Andhra Jyothy Dt 27/05/18.

# నెల రోజుల్లో మెట్రో ఫేజ్-2 డీపీఆర్..!

- జూన్ చివరి నాటికి రూపకల్పన
- మూడు నెలలుగా సాగుతున్న అధ్యయనం
- మెట్రో భవన్‌లో అధికారులు, ఇంజనీర్లతో మేధోమథనం

హైదరాబాద్ సిటీ, మే 26 (ఆంధ్రజ్యోతి): నెల రోజుల్లో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్) పూర్తి కానుంది. జూన్ చివరికి ఫేజ్-2 డీపీఆర్‌ను పూర్తి చేస్తామని మెట్రో అధికారులు ప్రకటించారు. మెట్రో రైలు కారిడార్‌ను వివిధ



మెట్రో ఫేజ్-2పై చర్చిస్తున్న అధికారులు

**మెట్రో లైట్స్**

ప్రాంతాలకు నగరవాసులకు అనుగుణంగా విస్తరించేందుకు డీపీఆర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్(డీఎంఆర్‌సీ), హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) అధికారులు శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మెట్రో విస్తరించే మార్గాల్లోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్, రవాణా నదుపాయాలు, భూసార పరీక్షలు తదితరాలపై సమగ్రంగా అధ్యయనం చేశారు. ప్రధానంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు కనెక్టివిటీ కోసం మెట్రో రైలు ఫేజ్-1లోని వివిధ టెర్మినల్ పాయింట్ల నుంచి ఫేజ్-2 మార్గాలను ఎంపిక చేయడానికి అవసరమైన వివిధ ప్రత్యామ్నాయ అంశాలను అధ్యయనం చేశారు. ఈ అంశాలను ఆధారంగా శనివారం మెట్రో రైలు భవన్‌లో డీఎంఆర్‌సీఎల్, హెచ్‌ఎంఆర్‌ఎల్ అధికారులు, ఇంజనీర్లతో డీఎంఆర్సీ ఎండీ మంగుసింగ్, హెచ్ఆర్ఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్.రెడ్డి మేధోమథనం నిర్వహించారు. ఫేజ్-2 ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే వ్యయం, తగ్గించేందుకు గల అవకాశాలు, రెవెన్యూ, ఆర్థికపరమైన పరిష్కారాలపై చర్చించారు. దేశంలో చేపట్టిన భారీ ప్రాజెక్టుల అనుభవాలతో పాటు ఇంజనీర్లు, టౌన్ ప్లానర్స్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. ప్రయాణికులకు ఆధునికంగానూ, సౌకర్యవంతంగానూ ఉండేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో డీఎంఆర్సీ డైరెక్టర్ ఎస్‌డీ శర్మ, హెచ్‌ఎంఆర్ఎల్ రైల్వే చీఫ్ ఇంజనీర్స్ పంచం, డీవీఎస్.రాజు, కె.లక్ష్మణ్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద్ మోహన్, ఎస్ఈ ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి, టీఎన్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.